Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 82 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలమ్మ

### భారత్ నుంచి ముగ్గురు మహిళలకు

### చోటు ఫోర్బ్స్ 2024 జాబితా విడుదల



**న్యూఢిల్లీ,డిసెంబర్13(తెలంగాణ వీణ):**


ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానం సంపాదించుకున్నారు. వాస్తవానికి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. ఫోర్బ్స్ - ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉండగా, ఇప్పుడు మరో నాలుగు స్థానాలు ఎగబాకడం విశేషం. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ (9వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23 వ స్థానం) లాంటివారు ఈ జాబితాలో ఉన్నారు. ఇండియాలో తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు.

## అల్లు అర్జున్ అరెస్ట్ అప్రజాస్వామికం

### బట్టలు కూడా వేసుకోనీయకపోవడం దారుణం

### మండిపడ్డ హోంశాఖ సహాయమంత్రి బండి

**న్యూఢిల్లీ,డిసెంబర్13(తెలంగాణ వీణ):**



సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. జాతీయ అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన తీరు సరైనది కాదని మండిపడ్డారు. నేరుగా బెడ్‌రూంలోకి వచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బట్టలు కూడా మార్చుకోనివ్వకుండా అరెస్టు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని బండి సంజయ్ తెలిపారు. అలాంటి వ్యక్తితో కాస్త మర్యాదగా వ్యవహరించాల్సిందని అభిప్రాయపడ్డారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం నిజంగా విచారకరమని తెలిపారు. కానీ ఆ తొక్కిసలాట పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని ఆరోపించారు. పుష్ప ది రైజ్ ఘన విజయం తర్వాత పుష్ప 2కి విపరీతమైన క్రేజ్ వచ్చిందని..




## నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి

ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి

రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి

మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి

నిర్మలా సీతారామన్ ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి

కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ

పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ

కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,డిసెంబర్13(తెలంగాణ వీణ):**

తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు.

## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

### ఎందరో మహానుభావుల అనుభవసారం

### నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు

### లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

**న్యూఢిల్లీ,డిసెంబర్13(తెలంగాణ వీణ):**

భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్‌ఎస్‌ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది.





## అల్లుఅర్జున్ అరెస్ట్ అక్రమం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్13తెలంగాణ వీణ):**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జాతీయ పురస్కారం అందుకున్న స్టార్‌ను అరెస్టు చేయడం పాలకుల అభద్రతా భావానికి ఇది పరాకాష్ట అని విమర్శించారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట బాధితులకు పూర్తిగా సానుభూతి తెలుపుతాను.. కానీ ఘటనలో నిజంగా తప్పు చేసింది ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. ఘటనకు నేరుగా బాధ్యుడు కానీ అల్లు అర్జున్‌ను సాధారణ నేరగాడిలా ట్రీట్ చేయడం సరికాదని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ తీవ్ర చర్యను ఖండిస్తున్నానని తెలిపారు. హైడ్రా కూల్చివేతలతో ఇద్దరి చావుకు బాధ్యుడైన రేవంత్ రెడ్డిని కూడా ఇదే లాజిక్‌తో అరెస్టు చేయాలని సూచించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో ఇవాళ ఉదయం అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. 105 సెక్షన్ (నాన్ బెయిలబుల్ కేసు) కింద ఐదు నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశముంన్నట్టు తెలుస్తోంది.



## చట్టం తనపని తాను చేసుకు పోతుంది

2 లో

### అల్లు అరెస్ట్ విషయం తన ప్రమేయం లేదు

### మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్13(తెలంగాణ వీణ):**

టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన ఘటన సంచలనంగా మారింది. అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఇందులో తన జోక్యం ఏమీ ఉండదని.. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందన్నారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది.ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు.

### ప్రియాంకగాంధీ ప్రసంగంపై

## రాహుల్ గాంధీ ప్రశంస

### ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారని కితాబు



**న్యూఢిల్లీ,డిసెంబర్13 (తెలంగాణ వీణ):**

లోక్ సభలో తన సోదరి ప్రియాంక గాంధీ చేసిన ప్రసంగంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక ప్రసంగం బాగుందని కితాబునిచ్చారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి గెలిచారు. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై రాహుల్ గాంధీ పైవిధంగా స్పందించారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్ సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. విపక్షాల తరఫున ప్రియాంక గాంధీ చర్చను ప్రారంభించారు. ప్రసంగం సందర్భంగా ఆమె బీజేపీ, ఆరెస్సెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించిందన్నారు. కానీ లోక్ సభ ఫలితాల్లో పూర్తి మెజార్టీ రాకపోవడంతో బీజేపీ వెనక్కి తగ్గిందన్నారు.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే చర్చ ఎందుకు?

భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వాల విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అస్థిత్వంలో ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మంది రం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశిం చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయింది. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషనర్లు కోరుతున్నారు. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధన లను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు ముస్లింలకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహి ఈద్గా, వారణాసి, మధురలోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమనేది వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులను అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని అంటున్నారు.

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

మొదటి పేజీ తరువాయి

కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్య్ర పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు' అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. ప్రజల తరపున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్య్ర పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్య్ర ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేద్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే 'సురక్షా కవచం'లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు' అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

# చట్టం తనపని తాను చేసుకు పోతుంది

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రేవతి మృతిపై అల్లు అర్జున్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రూ.25లక్షల సాయం ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు అనంతరం గాంధీ ఆసుపత్రిలో పరీక్షలు చేశారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరుచనున్నారు. మరో వైపు పుష్ప స్టార్ తరఫు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

మొదటి పేజీ తరువాయి

ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

**మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు**

**పుష్ప అరెస్ట్.. 14 రోజుల రిమాండ్**

**గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు**

**చంచల్‌గూడ జైలుకు తరలింపు**

**హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్**

**సోమవారం విచారిస్తామన్న హైకోర్టు**

**పుష్ప అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన**

**కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల**

**హైదరాబాద్,డిసెంబర్ 13(తెలంగాణ వీణ):**

సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో రోజంతా హైడ్రామా నడిచింది. ఆయనను అరెస్ట్ చేయడం, చంచల్‌గూడ జైలుకు తరలించడం, వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం వంటివన్నీ చకచకా సాగిపోయాయి. అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అనంతరం తెలంగాణ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.'అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు' అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా కొట్టివేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్ కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది.




అంతకుముందు తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కి బిగ్‌షాక్ తగిలింది. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు తరలించాలని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. బన్నీ రావటం వల్లే తొక్కిసలాట ఘటన జరిగిందనీ, అందుకే ఆయన్ను అరెస్టుచేశామని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి అర్జునుకి రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అరెస్టు చేయడానికి తన ఇంటికి వచ్చిన పోలీసులకు అల్లు అర్జున్ సహకరించి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటికే సంధ్య థియేటర్ యజమానితోపాటు అక్కడ సెక్యూరిటీ వారిని కూడా పోలీసులు అరెస్ట్‌చేశారు. వైద్య పరీక్షల కోసం అల్లు అర్జున్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుకెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్-19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. అరెస్ట్ అంశంలో చట్టప్రకారం ముందుకెళు _న్నామని పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షల సందర్భంగా గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఆయన అభిమానులు, రోగులకు సహాయంగా వచ్చిన వారి బంధువులు ఎగబడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ కనిపించారు. ఆస్పత్రి సిబ్బంది కూడా అల్లు అర్జున్‌ను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు. అనంతరం నాంపల్లి కోర్టుకు హాజరుపర్చారు. అల్లు అర్జున్‌పై పలు సెక్షన్లలో కేసు నమోదైంది. దీంతో ఆయన తరపు న్యాయవాది హైకోర్టుని ఆశ్రయించారు. పుష్ప 2 ప్రీమియర్ షోలు ఈనెల 4న రాత్రి 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ వద్దకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. సరిగ్గా అదే సమయంలో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహతో కలిసి థియేటర్‌కు వచ్చారు. థియేటర్ యాజమాన్యం ముందస్తుగా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాట్లు చేయలేదు. కాగా, బన్నీ రాకతో అక్కడ ఒక్కసారిగా సంభవించిన తొక్కిసలాటలో రేవతి (36) అనే మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ గాయపడి, ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంటే థియేటర్ వద్ద సంభవించిన తొక్కిసలాటకు గానీ, రేవతి మృతికి గానీ అల్లు అర్జున్‌కు సంబంధం లేదనీ, మృతురాలి భర్త భాస్కర్ మీడియాకు వెల్లడించారు. తమ కేసును ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రకటించారు. అయితే, కేసు నమోదుచేసి అరెస్ట్ చేశామని హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడించారు. అయితే ఈ కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ బన్ని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్న కొద్దిసేపటికే అల్లు అర్జున్ తరఫు న్యాయవాది దీనిని అత్యవసర పిటిషన్‌గా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు. 'అత్యవసర పిటిషన్‌ను ఉదయం 10.30 గంటలకే మెన్షన్ చేయాలి కదా' అని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. బుధవారం రోజు పిటిషన్ ఫైల్ చేశామని, క్వాష్ పిటిషన్‌ను వేసినట్లు పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను సోమవారం విచారిస్తామని చెప్పింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా లంచ్ మోషన్ పిటిషన్‌గా స్వీకరించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. బుధవారం పిటిషన్ దాఖలు చేసి, నెంబర్ అయినా.. కోర్టు సిబ్బంది బిజీగా ఉండడం వల్ల లిస్టులోకి రాకపోయి ఉండొచ్చని వివరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు లంచ్ మోషన్ పిటిషన్ విచారించాలనడం సరైనది కాదని ఈ సందర్భంగా ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. సోమవారం వరకూ ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి కోర్టును కోరారు. అయితే, పోలీసుల నుంచి వివరాలు సేకరించిన తర్వాతే కోర్టుకు సమాచారం ఇస్తానని ప్రభుత్వ న్యాయవాది.. న్యాయస్థానానికి తెలిపారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయస్థానం బన్ని పిటిషన్‌పై విచారణను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసింది. ఇదిలావుంటే సినీ నటుడు అల్లు అర్జున్‌పై నమోదైన కేసు మరో మలుపు తిరిగింది. తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన రేవతి భర్త భాస్కర్ స్పందించారు. ఈ కేసును విత్ డ్రా చేసుకుంటానని తెలిపారు. అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని కోరారు. ఈ ఘటనతో ఆయనకు సంబంధం లేదని పేర్కొన్నారు. 'నా కుమారుడు 'పుష్ప 2' సినిమా చూస్తానంటే సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లా. ఇందులో అల్లు అర్జున్ తప్పేం లేదు. ఆయన్ను అరెస్టు చేయనున్నట్టు పోలీసులు నాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రిలో ఉన్న నేను ఫోన్‌లో అరెస్టు వార్త చూశా. కేసు విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నా' అని భాస్కర్ ఓ వీడియోలో పేర్కొన్నారు.


తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# చెత్త ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద సీ సీ కెమెరా, మైక్ ఏర్పాటు చేసిన జి హెచ్ ఎం సి అధికారులు

**తెలంగాణ వీణ, కాప్రా,**

స్వచ్ఛతపై మరో అడుగు ముందుకు వేయడానికి కాప్రా సర్కిల్ అధికారులు నూతన ప్రయోగానికి శ్రీకారం చుట్టారు అందులో భాగంగా కాప్రా సర్కిల్ డి సి ఆదేశాల మేరకు సాకేత్ ఏరియాలో ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా మరియు మైక్ ఏర్పాటు చేసారు, ట్రాన్స్ఫర్ స్టేషన్ నుండి జరిగే స్వచ్ఛ ఆటోల డంపింగ్ విధానం మరియు రామ్ కి వాహనాల ద్వారా జరిగే లోడింగ్ అన్ లోడింగ్ ప్రక్రియను పరిశీలించుటకు ఈ కెమెరా ఉపయోగపడుతుందిఅన్నారు, స్వచ్ఛ ఆటో వారు ట్రాన్స్ఫర్ స్టేషన్లో ప్రతి ట్రిప్ కు ఎంతసేపు వేచి ఉండవలసి వస్తుంది, స్వచ్ఛ ఆటో రోజు ఎన్ని ట్రిప్పులు ఇంటి నుండి మరియు కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ నుండి గార్బేజ్ కలెక్ట్ చేసి ట్రాన్స్ఫర్ స్టేషన్ కి తెస్తున్నారు, రోడ్లపై చెత్త పడకుండా టార్పలిన్ కవర్ కప్పుకొని వస్తున్నారా లేదా, ఆటోల పైన ఎవరైనా 14 సంవత్సరాల లోపు బాల కార్మికులు పనిచేస్తున్నారా అన్న సమస్య లను గుర్తించుటకు ఈ సి సి కెమెర ఉపయోగ పడుతుందని సానిటరీ సూపర్వేజర్ సుదర్శన్ అన్నారు. ఖాళీ చేయడానికి రామ్ కి సంస్థ ఏర్పాటు చేసే కంటైనర్స్ సంఖ్య సరిపోవట్లేదని అందువల్ల ట్రాన్స్ఫర్ స్టేషన్లో ఖాళీ కావడానికి సమయం ఎక్కువ తీసుకోవడం వలన చాలామంది ఆటో వారు ఒక్క ట్రిప్ తోనే సరిపెట్టుకొని రెండవ ట్రిప్ గాని మూడవ ట్రిప్ గాని చెత్త తీసుకురాలేక పోతున్నామని స్వచ్ఛ ఆటో వారి ఆరోపణ, అందువలన రాంకి సంస్థ వారు ట్రాన్స్ఫర్ స్టేషన్ కి వచ్చే చెత్త కు సరిపడా కంటైనర్స్ ఏర్పాటు చేయించుటకు అవకాశం ఉంటుంది అన్నారు,ఈ యొక్క సీసీ కెమెరా మరియు మైక్ ఏర్పాటు చేయడం, ఇలాంటి వాతావరణం పరిస్థితులు ఉన్నటువంటి ఏ ట్రాన్స్ఫర్ స్టేషన్ కైనా ఉపయోగపడుతుందని ఈ ప్రయోగం తప్పనిసరిగా మంచి ఫలితాన్నిస్తుందని కాప్రా సర్కిల్ సానిటరీ సూపర్వైజర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సీసీ కెమెరా మరియు మైక్ ను అంద చేసిన స్వచ్ఛ ఆటో డ్రైవర్లు పెద్ద నరసింహ మరియు చిన్న నరసింహులు సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ అంజలి మరియు రామ్కీ సంస్థ నుండి ఎల్బినగర్ జోనల్ వెహికల్ ఇంచార్జ్ సూపర్వైజర్ శ్రీ అమానుల్లా ఖాన్,సాకేత్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వెహికల్స్ మానిటరింగ్ సూపర్వైజర్ చందు, సుబ్రహ్మణ్యం మిరియాల సాయిలు, పోచయ్య పాల్గొన్నారు.





# యూపీఏ ప్రభుత్వం నాడే పెట్టింది

## టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి

**,తెలంగానా వీణా హైదరాబాద్**

సమగ్ర శిక్ష అభియాన్ ను రాజీవ్ విద్య విజన్ పేరుతో యూపీఏ ప్రభుత్వం నాడే పెట్టిందని టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి తేలిపారు.సమగ్ర శిక్ష అభియాన్ సమస్యలు సీఎం కు తెలిపే సమావేశం నిర్వహిస్తే హరీష్ రావు ఎగనామం పెట్టే రేవంత్ రెడ్డి అంటున్నాడని ఆయన ఆరోపించారు.ప్రభుత్వానికి సమస్య తెలిసిన వెంటనే ఒక సర్కులర్ విడుదల చేసింద న్నారు.హరీష్ రావు యువకులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.మీ హాయంలో జీవో 16 కొట్టివేసినప్పుడే.. రేగ్యులరైజేషన్ చేసే అవకాశం పోయిందన్నారు.పదేళ్లలో ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిందని మండిపడ్డారు.రెచ్చగొడుతున్నావాళ్ళ ఉచ్చులో పడొద్దని సూచించారు.వచ్చే బడ్జెట్ సమావేశాల తర్వాత ఎస్సెస్సీ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం నుంచి తీపి కబురు అందుతుందని వివరించారు.

# నిజాంసాగర్ నీటిని విడుదల చేసిన మంత్రి ఉత్తమ్

**తెలంగాణా వీణా హైదరాబాద్ :**

రాష్ట్ర నీటి పారుదుల శాఖ మంత్రి ఉత్తమ్- కుమార్ రెడ్డి నిజాంసాగర్ నీటిని శుక్రవారంవిడుదల చేసారు.మంత్రి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో నెరుగా నిజాంసాగర్ చేరుకున్నారు.ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి ప్రాజెక్ట్ వద్ద హెడ్ స్లూయిస్ గెట్లను ఎత్తి యాసంగి పంట సాగు కోసం నీతిని విడుదల చేసారు.మంత్రికి కామారెడ్డి జిల్లా కలెక్టరు ఆశీష్ సాంగ్వాన్,ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.కార్యక్రమములో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్,బాన్సువాడ కాంగ్రెస్ నేత ఏనుగు రవీంధర్ రెడ్డి, నీటి పారుదల శాఖ,ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.



# అల్లు అర్జున్ అరెస్ట్ అప్రజాస్వామికం

## బట్టలు కూడా వేసుకోనీయకపోవడం దారుణం

## మండిపడ్డ హోంశాఖ సహాయమంత్రి బండి

**న్యూఢిల్లీ,డిసెంబర్13(తెలంగాణ వీణ):**

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. జాతీయ అవార్డు గ్రహిత అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన తీరు సరైనది కాదని మండిపడ్డారు. నేరుగా బెడ్‌రూంలోకి వచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బట్టలు కూడా మార్చుకోనివ్వకుండా అరెస్టు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని బండి సంజయ్ తెలిపారు. అలాంటి వ్యక్తితో కాస్త మర్యాదగా వ్యవహరించాల్సిందని అభిప్రాయపడ్డారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం నిజంగా విచారకరమని తెలిపారు. కానీ ఆ తొక్కిసలాట పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని ఆరోపించారు. పుష్ప ది రైజ్ ఘన విజయం తర్వాత పుష్ప 2కి విపరీతమైన క్రేజ్ వచ్చిందని.. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయని బండి సంజయ్ తెలిపారు. అలాంటి సమయంలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు సరైన ఏర్పాట్లు చేయకపోవడం నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌ను నేరస్తుడిగా చూడొద్దని.. ఆయనకు కనీస గౌరవం ఇవ్వాలని హితవు పలికారు. తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్‌ను ఇవాళ మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా సుమారు రెండు గంటల పాటు అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు. బన్నీ నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం చిక్కడపల్లి పీఎస్ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. దీని తర్వాత నాంపల్లి కోర్టుకు తీసుకెళ్లారు. కాగా, అల్లు అర్జున్ అంశంలో చట్ట ప్రకారం ఫాలో అవుతున్నామని పోలీసులు తెలిపారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి..**


ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం లాంటిదని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ ఇందిరా నెహ్రూ నగర్ చెందిన మల్లేష్ 60000 వేలు, వీరాస్వామి 42000 సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, కన్నే మల్ల నాగరాజు, సిరిగిరి రాజు, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి కి అయ్యప్ప పూజకు ఆహ్వానం....

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..**

శ్రీధర్ గురు స్వామి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఉదయం 9 గంటలకు మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో సంజయ్ నగర్ కాలనీలో జరగనున్న అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజకు రావాలంటూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరిగిరి రాజు మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు కు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు రవికుమార్, మిర్యాల రామచంద్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, అయ్యప్ప స్వామి మాలదారులు తదితరులు పాల్గొన్నారు.



# చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**తెలంగాణ వీణ, చేగుంట**


మెదక్ జిల్లా చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరాశలించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఓ బిసి అధ్యక్షులు అన్నం ఆంజనేయులు శరవేగంగా కొనసాగుతుందని గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ కమిటీ సర్వే ప్రారంభం చేయడం జరిగింది ఇండ్ల సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ అన్నం నరస గౌడ్ ముత్యాల గౌడ్ దర్శనం తదితరులు పాల్గొన్నారు



# ఒలంపిక్ రాష్ట్ర ఉపాధ్యక్షునికి సన్మానం

**తెలంగాణ వీణా హైదరాబాద్**

నిజామాబాదు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఇటీవల జరిగిన తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఏక గ్రీవముగా ఎన్నికయినా ఈగ సంజీవరెడ్డి ని పెబ్బేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూచ్చరెడ్డి, మరియ రంగారెడ్డి పెబ్బేరు సోసిటీ చైర్మన్, మహబూబ్ నగర్ జిల్లా యన్ డి సి సి డైరెక్టర్ శాలువాతో సన్మానిం చ్చారు. ఈ సందర్భంగా భూచ్చరెడ్డి మాట్లాడుతూ సంజీవరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం సంతోషకరమణి ముమ్ముందు మరిన్ని పదవులు చేపట్టాలని అకాక్షించారు. ఈ సన్మాన కార్యక్రమం లో మాస్టర్ మైండ్ పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ అనిఫ్, వ్యాయమ ఉపాద్యాయుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# చేగుంట మండలంలో ఇందిరమ్మ ఇండ్లు సర్వేను పరిశీలించిన చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ వీణ, చేగుంట,**

చేగుంట మండల కేంద్రంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల మరియు పంచాయితీ కార్యదర్శి నరేష్ ఆద్వర్యంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేనులి పరిశీలించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సయ్యద్ హుస్సేముద్దీన్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ కర్నే బాబు, కొండ కల్పన,కురుమ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు,





# కుషాయిగూడ లో అధికారులతో కలసి పర్యటించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**తెలంగాణ వీణ, కాప్రా**





చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి కుషాయిగూడలోని పలు కాలనీ లలో పర్యటించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ లో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి, హుటా హుటిన తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో పరిష్కారం చూపిస్తానన్నారు. అప్పటివరకు ఎప్పుడు కంప్లయింట్ వచ్చినా వెంటనే స్పందించాలని ఏఈ సందీప్ ను ఆదేశించారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేక చొరవతో ఇటీవల మంజూరు అయినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలియజేశారు. కుషాయిగూడ గ్రామస్తులు కార్పొరేటర్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వాసులు చిందం బాల నరసింహ, గోపాలకృష్ణ, శ్రీకాంత్ యాదవ్, రవి, గద్దల క్రాంతి, నాయకులు గోపాల్ యాదవ్, సాకేత్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహా పాదయాత్ర యోదుడు పిల్లి సుధాకర్ కు ఘన సన్మానం

**జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో నేరేడ్మెట్ లో ఘనంగా సన్మానం**

**రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల నుండి హాజరైన కార్యవర్గం**

**పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది - ప్రముఖ గాయకుడు రేంజర్ల రాజేష్**

**పెరేడ్ గ్రౌండ్ సింహగర్జన సభ విజయవంతంలో పాదయాత్ర పాత్ర చారిత్రాత్మకం - దిగంబర్ కాంబ్లే**

**మనమంతా ఐక్యంగా ఉండాలి, పాదయాత్ర అభినందనీయం - మామిడి నారాయణ**

**పాదయాత్ర విజయవంతంకు భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి నా పాదాభివందనాలు**

**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడుపిల్లి సుధాకర్**

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి**

నేరేడ్మెట్ మహా బోధి ఫంక్షన్ హాల్ గురువారం రాత్రి జాతీయ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఇందిరా ప్రియదర్శి ,మహారాష్ట్ర అధ్యక్షులు బత్తుల లింగం, ప్రముఖ గాయకుడు రెంజర్ల రాజేష్, దిగంబర్ కాంబ్లే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి మహిళలు పూలమాలవేసి నివాళి అర్పించారు. మహా బోధి ఫంక్షన్ హాల్ నుండి నేరేడ్మెట్ చౌరస్తా తాసిల్దార్ కార్యాలయం మీదిగా జేజేనగర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ , పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ మాల జాతిని ఐక్యత కోసం భద్రాచలం నుండి హైదరాబాదు వరకు 38 రోజులు 1000 కిలోమీటర్లు ,16 జిల్లాలు, 35 నియోజకవర్గాలు వందలాది మంది గ్రామాల మీదగా లక్షలాది మాల జాతి ప్రజలను చైతన్య పరుస్తూ చేస్తూ మాల మహా పాదయాత్ర చేపట్టామన్నారు. ముఖ్యంగా మాలలను ప్రతి గ్రామంలో కలిసి చైతన్య పరుస్తూ మన హక్కుల కోసం పోరాటం చేయాలని తెలిపారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ కు భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తూ మాల జాతిని చైతన్య పరిస్థితి హక్కుల కోసం పోరాడుతున్న పిల్లి చంద్రశేఖర్ ను ఘనంగా తెలంగాణ జిల్లాల నుండి మాల మహానాడు కార్యకర్తలు వచ్చి ఘనంగా సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహా నాయకులు ఎస్సార్ ప్రసాద్, సానాది శంకర్, నాగరాజు యాది,, శ్యామ్ రావు, రాఘవన్, నర్సింగరావు, మనోజ్, సదానంద్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వే ను పరిశీలించిన

## తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయిపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుందని గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు. శుక్రవారం చందాయిపేటలో ఇందిరమ్మ గ్రామ కార్యదర్శి రాధా తో కలిసి ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. గ్రామం లో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కార్యదర్శి రాధా,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొజామిల్, గ్రామ సినియర్ నాయకులు బైండ్ల శివరాజయ్యా, బాసరాజు, దండు మహేష్, సాయిబాబా, ఎరుకల రాజు, ఎరుకల బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు..



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోయిస్టులు మృతి

**బీజాపూర్,డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు. గురువారం దంకారుణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్–దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ) బలగాలతో పాటు దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాల సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి చెందారు. కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు.

# ఉమెన్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ తెలంగాణ డైరెక్టర్‌గా – నాగమణి మునిగాల

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**






ఉమెన్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ తెలంగాణ డైరెక్టర్గా నాగమణి మునిగాల నియమితులయ్యారు.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేఖంగా పని చేస్తున్న ఉమెన్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ తెలంగాణ డైరెక్టర్ గా నాగమణి మునిగాల నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నార్త్ లాలాగూడ లోని సంస్థ కార్యాలయంలో డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నాగమణి మాట్లాడుతూ రోజు రోజుకు సమాజంలో చిన్నపిల్లలపై, మహిళలపై అఘాయత్యాలు పెరిగిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడమే ఉమెన్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అందుకే లైగింక వేధింపులపై విద్యార్థులను అప్రమత్తం చేయడం, వేధింపుల నుంచి వర్కింగ్ ఉమెన్స్, కాలేజి విద్యార్థులను కాపాడటం, వేధింపుల తాలలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారికి తాము అండగా నిలుస్తామన్నారు. ఎ లాంటి సమస్యలున్నా బాదితులు తమన సంప్రదించాలనీ ఉచితంగానే తాము సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్,న్యాయవాది బి.వి.రావు, జనరల్ సెక్రటరీ ఎం.జి. కృష్ణ, మేనేజర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఖనిజాల అన్వేషణతో ఆర్థిక అభివృద్ధి

**- పద్మశ్రీ ప్రొఫెసర్ హర్ష కే గుప్తా**

**- ఓయూలో ప్రారంభమైన జియో ఫిజిక్స్ రెండు రోజుల జాతీయ సదస్సు**

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఖనిజాలను అన్వేషించి ఉపయోగించుకోవడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పద్మశ్రీ ప్రొఫెసర్ హర్ష కే గుప్తా పేర్కొన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఎక్స్ ప్లోరేషన్ జియో ఫిజిక్స్ ( ఏ ఈ జి) గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ తో పాటు ఏ ఈ జి 46వ జాతీయ సదస్సు సందర్భంగా ఓయూ జియో ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ల ఆధ్వర్యంలో " జియో ఎక్స్ ప్లోరేషన్ ఫర్ క్రిటికల్ మినరల్స్ అండ్ ప్రిషియస్ మెటల్స్ " అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు సదస్సును ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన ప్రారంభ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ ప్రొఫెసర్ హర్ష కే గుప్తా మాట్లాడుతూ ఖనిజాల వెలికితీతలో నూతన టెక్నాలజీని ఉపయోగించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఏ ఈ జి ఉపాధ్యక్షులు, ఓయూ జియో ఫిజిక్స్ హెడ్ ప్రొఫెసర్ వీరయ్య మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ హాజరయ్యారని తెలిపారు. ఖనిజాల అన్వేషణలో నూతనంగా వస్తున్న మార్పులను చర్చించి మరింత ముందుకు సాగేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని వివరించారు."జియోఫిజిక్స్ ఎక్స్ ప్లోరేషన్ కు సంబంధించిన ఎగ్జిబిషన్ షోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఓయూ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ డి కరుణాసాగర్, ఓఎన్జిసి ఈ డి కే . కరవనన్, జి ఎస్ ఐ సదరన్ రీజియన్ డైరెక్టర్ వి రామ్మూర్తి, సైంటిస్ట్ ఎస్ చంద్రశేఖర్, ఏ ఈ జి వైస్ ప్రెసిడెంట్ సీసీ బబు,సెక్రటరీ డాక్టర్ బి .నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ జి. జవహర్, కోశాధికారి అల్లిపీరా, అసిస్టెంట్ సెక్రటరీ డాక్టర్ ఎం ఎన్ చారి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బి సీ కమీషన్ మాజీ సభ్యులు, మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి శ్రీ తల్లోజు ఆచారిని సన్మానించిన మేడ్చల్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్.

**తెలంగాణ వీణ/నాచారం:**

ఉప్పల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు,సంస్థాగత ఎన్నికల విషయమై ఈ రోజు నాచారం డివిజన్ పరిధిలో సభ్యత్వ నమోదు జిల్లా సభ్యులు, ఉప్పల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు,జిల్లా ఎన్నికల ఇంచార్జి తల్లోజు ఆచారి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గారు, జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొనటం జరిగింది.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు విషయంలో, క్రియాశీలక సభ్యత్వ విషయంలో జిల్లాలో ఉప్పల్ నియోజకవర్గం ముందంజలో ఉంది.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కలసిమెలసి పనిచేయాలని, పార్టీ ఆదేశానుసారం బూత్ కమిటీ, డివిజన్ కమిటీలు ఏర్పాటు చేయాలని,ప్రతిఒక్కరు ప్రతిష్టత్మాకంగా తీసుకోవాలని సూచించారు.

ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల విషయంలో పార్టీ ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టనుంది అని,బిజెపి పార్టీ మిగిలిన పార్టీల్లా కుటుంబ పార్టీ, ప్రాంతీయ పార్టీ కాదు అని ప్రజా పార్టీ అనీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ సతీష్ కుమార్ ,మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్ప రెడ్డి, ఎన్నికల సహ ఇంచార్జ్ రావుల బాలకృష్ణ,ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రవి నాయక్,రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణిగారు,సూర్య రావు మరియు ఉప్పల్ నియోజకవర్గ సంఘటన పర్వ్ లో భాగంగా ఎన్నికల ఇంచార్జులు, సహ ఇంచార్జులు, డివిజన్ అధ్యక్షులు,క్రియాశీలక సభ్యత్వ ఇంచార్జ్ లు,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





## విద్యార్థుల్లో మానవ విలువలను పెంపొందించాలి.
## – రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..










**తెలంగాణ వీణ/ తార్నాక :**

అరబిందో ఇటర్నేషనల్ స్కూల్లో గురువారం ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీ 60వ వార్షికోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ' ద ఫౌండేషన్స్ ఆఫ్ ఇండియన్ కల్చర్ ' ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. శ్రీ అరబిందో ఇంటర్నేషనల్ స్కూల్ పనితీరును గవర్నర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యా బోధన విద్యార్థుల్లో మానవ విలువలను పెంపొందించేదిగా ఉండాలన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా

వివేకానందుడు, కబీర్ వంటి మహనీయుల బోధనలను తెలుసుకోవాలనీ విద్యార్థులకు సూచించారు. మారుతున్న

కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోడంతో పాటు మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా కార్యదర్శి,ఐఏఎస్

అధికారి బుర్ర వెంకటేశం, స్కూల్ ప్రిన్సిపాల్ డా.చలమైరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇవి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కాదు...
## ఈవీఎం ప్రభుత్వాలు: ఎంపీ సంజయ్‌రౌత్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తీవ్ర విమర్శలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణపై సరైన పరిశోధన, సరైన సవరణలు జరగలేదని రౌత్ వ్యాఖ్యానించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ 2029 వరకు పదవిలో కొనసాగుతాడనే నమ్మకం తనకు లేదని అన్నారు. 'జమిలి ఎన్నికలకు సంబంధించి సరైన సవరణలు, పరిశోధన జరగలేదు. ప్రధాని ఎప్పుడూ తన మనసులోని మాటలు చెబుతుంటాడు. కానీ ప్రజల మనసులో ఏముంది..? ప్రతిపక్షాల మనసులో ఏముంది..? అనే విషయాలను గురించి ఆయన ఆలోచించరు. మోదీ 2029 వరకు ప్రధానిగా కొనసాగుతారనేది నాకు అనుమానమే. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. కేంద్రంలో, మహారాష్ట్రలో ఏర్పాటైన మీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావు. అవి ఈవీఎంల ద్వారా ఏర్పాటైన ప్రభుత్వాలు' అని రౌత్ వ్యాఖ్యానించారు. మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎంపీలు కూడా జమిలి ఎన్నికలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే అవకతవకలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు జరగడంవల్ల ఎన్నికల ఖర్చు భారీగా తగ్గిపోయి దేశ జీడీపీ 1.5 వరకు పెరిగే ఛాన్స్ ఉందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ చెప్పడాన్ని కొందరు కాంగ్రెస్ ఎంపీలు తప్పుపట్టారు.



## జగదీప్ ధన్‌కడ్, మల్లిఖార్జున్‌ఖర్గేల మధ్య మాటల యుద్ధం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

రాజ్యసభలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. చైర్మన్ జగదీప్ ధన్‌కడ్.. ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మధ్య మాటల యుద్ధం సాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని విపక్షాలు కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ధన్‌కడ్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌కడ్ పేర్కొన్నారు. విపక్షాలు పట్టుపట్టడంతో.. చైర్మెన్ ధన్‌కడ్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎటువంటి బలహీనతను ప్రదర్శించబోనని ధన్‌కడ్ తెలిపారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసు అని, నేను చాలా ఓపిక పట్టాను, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాడు అని అన్నారు. రూల్స్‌ను చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే ఫార్ములే కేటీఆర్ : బాల్కసుమన్

**హైదరాబాద్, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

ప్రజా సమ్యస్యల మీద పోరాడే పోరాట ఫార్ములే కేటీఆర్ అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆశా కార్యకర్తలైన, ఆడబిడ్డల మీద, గురుకుల పసిబిడ్డల ఫుడ్ పాయిజనింగ్ మీద స్పందించి సర్కార్ మెడలు వంచే ఫార్ములే కేటీఆర్ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి మీద జరుగుతున్న దాడులను ప్రశ్నించే ఫార్ములే కేటీఆర్, ఏడాదికాలంగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న మూర?పు సీఎం ఆగడాలను,అన్యాయాలను నిలదీస్తున్న నాయకుడే మన కేటీఆర్ అని చెప్పారు. ప్రభుత్వానికి మింగుడుపడని, కొరకరాని కొయ్యగా మారి, ప్రజలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన కేటీఆర్‌పై సర్కారు కుట్రలు, కుతంత్రాలకు కొదవలేదని విమర్శించారు. ప్రశ్నించడమే నేరమా, నిలదీయడమే పాపమా? అని ప్రశ్నించారు. లగచర్ల, దిలావర్‌పూర్‌పై, రైతుకు బేడీల మీద, విద్యార్థుల మరణాలపై, గురుకుల సంక్షోభాలపై నిలదీస్తున్నందుకే కేటీఆర్ కుట్రలా అంటూ నిలదీశారు. కిషన్ రెడ్డిని కిస్మత్ రెడ్డి అంటు విమర్శించిన సీఎం రేవంత్.. స్వయంగా వెళ్లి ఆయనకు సన్మానం చేస్తాడని, కిషన్‌రెడ్డి చేయించుకుంటాడని విమర్శించారు. ప్రజలను అరిగోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతిస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీలో కుస్తీ పడతాయని, తెలంగాణలో మాత్రం దోస్తీ చేస్తాయన్నారు. మీ కుట్రలకు, కుతంత్రాలకు తమ నాయకుడు అదరడు, బెదరడని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటాడని, మీ అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలపై నిలదీస్తూనే ఉంటాడని స్పష్టం చేశారు.



## మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**సంగారెడ్డి,డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ తరలిస్తున్నారన్న సమాచారంతో మొగడంపల్లి మండలం మాడిగి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ లారీ డ్రగ్స్‌ను గుర్తించి వాటిని సీజ్ చేశారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఓడరేవు నుంచి వాటిని ముంబైకి తరలిస్తున్నారని తెలుస్తున్నది. పట్టుబడిన డ్రగ్స్‌ను చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, లారీ డ్రైవర్, క్లీనర్ పరారైన్లు అధికారులు వెల్లడించారు.ఈ తనిఖీల్లో డీఆర్ఐ, నార్కొటిక్ డ్రగ్స్ కంట్రోల్, సెంట్రల్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకెళ్తున్నారు, దీనివెనక ఎవరున్నారనే విషయమై ఆరాతీస్తున్నారు.



## మాజీ ఎమ్మెల్యేతో సహా నలుగురికి ఈడీ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు. అయితే తమ భూమిలో గోపాల్ యాదవ్ వెంచర్ వేశాడని పలువురు రైతులు ఆరోపిస్తూ అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని, తమ పేరిట పట్టాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగింది.

## తమిళనాడులో అగ్ని ప్రమాదం
## ఏడుగురు మృతి

**చెన్నై, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. మెడికల్ ఫెసిలిటీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# స్వర్ణోత్సవాలతో ఘనమైన మైలురాయిని చేరుకున్న లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల

**తెలంగాణ వీణ, ఉప్పల్.....**

విద్య మరియు సేవలో శ్రేష్ఠతకు ప్రసిద్ధి చెందిన ప్రధాన సంస్థ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజ్ (ఎల్ఎఫ్జెసి), "విద్య మరియు సేవలో 50 సంవత్సరాల శ్రేష్ఠతను జరుపుకోవడం" అనే నినాదం కింద గర్వంగా తన స్వర్ణోత్సవాలను శనివారం సాయంత్రం జరుపుకుంది. 1974 లో చిర్గ్ అలీ లేన్ వద్ద దాని వినయపూర్వకమైన ప్రారంభం నుండి విశాలమైన ఉప్పల్ క్యాంపస్లో దాని స్థాపన వరకు, ఎల్ఎఫ్జెసి ఐదు దశాబ్దాలుగా విద్యా ప్రతిభ మరియు పాత్ర-నిర్మాణానికి దారి చూపుతోంది. పూర్వపు ఐక్య ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యకు పవర్హౌస్గా గుర్తింపు పొందిన ఎల్ఎఫ్జెసి ఐఐటి, ఎయిమ్స్, జిప్మర్, ఎఫ్ఎంసి మరియు ఎంసెట్లలో స్థిరంగా నక్షత్ర ర్యాంకులను ఉత్పత్తి చేసింది మరియు దాని పూర్వ విద్యార్థులు ఐటి, మెడిసిన్, ఇంజనీరింగ్, క్రీడలు మరియు సివిల్ సర్వీసులలో రాణించారు.

ఈ రోజు జరిగిన గొప్ప వేడుకలకు బ్రో అధ్యక్షత వహించారు. జైకో గెర్వాసిస్, సెయింట్ గాబ్రియేల్ ఎడ్యుకేషనల్ సొసైటీ బ్రదర్స్ ఛైర్మన్ మరియు ప్రావిన్షియల్ సుపీరియర్. ఈ కార్యక్రమానికి బ్రో స్వాగతం పలికారు. రోమ్లోని సెయింట్ గాబ్రియేల్ బ్రదర్స్ సుపీరియర్ జనరల్ డియోన్గీ టఫారెల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథులలో బ్రో కూడా ఉన్నారు. వర్గీస్ మండపథిల్, అసిస్టెంట్ జనరల్, మరియు బ్రో. షైన్ అలెక్స్, ప్రావిన్షియల్ సుపీరియర్, హైదరాబాద్ ప్రావిన్స్. బ్రోతో సహా ఎల్ఎఫ్జెసి వారసత్వాన్ని రూపొందించడంలో కీలక పాత్రలు పోషించిన మాజీ ప్రధానోపాధ్యాయులు మరియు రిటైర్డ్ సిబ్బంది ఈ కార్యక్రమం ప్రతిష్టను పెంచారు. జాన్ కల్లారకల్, బ్రో. ఫ్రాంకీ నోరోన్హా, బ్రో. ఎమ్. ఎ. జార్జ్, మరియు బ్రో. విన్సెంట్ రెడ్డి. బ్రదర్. గోల్డెన్ జూబ్లీ వేడుకల ప్రస్తుత ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ అరుణ్ ప్రకాష్ ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.







1974 మొదటి బ్యాచ్ నుండి 2024 ప్రస్తుత బ్యాచ్ వరకు పూర్వ విద్యార్థుల భావోద్వేగ కలయికతో వేడుకలు ప్రారంభమయ్యాయి. పూర్వ విద్యార్థులు తమ మార్గదర్శకులతో తిరిగి కనెక్ట్ కావడంతో ఆనందంతో మునిగిపోయారు, వారి కెరీర్ మరియు జీవితాలను రూపొందించిన మార్గదర్శకత్వం, మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ప్రధానోపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు మరియు ప్రస్తుత అధ్యాపకులను జ్ఞాపకాలు మరియు గర్వంతో నిండిన వాతావరణంలో సత్కరించారు.

సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ప్రధాన కార్యక్రమంలో, ప్రముఖుల నుండి స్ఫూర్తిదాయకమైన సందేశాలు, హృదయపూర్వక ప్రార్థనలు మరియు శక్తివంతమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఉన్నాయి, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రేరణ పొందారు మరియు ఉత్సాహంగా ఉన్నారు. బ్రదర్. అరుణ్ ప్రకాష్ తన ప్రసంగంలో, ఈ వేడుకలు రెండేళ్ల పాటు కొనసాగుతాయని, మొదటి బ్యాచ్ గ్రాడ్యుయేషన్ 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2026లో ముగుస్తుందని హైలైట్ చేశారు. పూర్వ విద్యార్థుల చర్చలు మరియు పరస్పర చర్యల ప్రణాళికాబద్ధమైన శ్రేణి భవిష్యత్ తరాలను ప్రేరేపించడం మరియు మార్గనిర్దేశం చేయడం, ఎల్ఎఫ్జెసి యొక్క శ్రేష్ఠత యొక్క వారసత్వం కొనసాగేలా చూడటం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమం ఎల్ఎఫ్జెసి యొక్క విద్యా మరియు నైతిక శ్రేష్ఠత పట్ల అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం, హాజరైన ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేసింది.

# ఫోన్ లాక్కున్నందుకు కత్తితో పొడిచిన స్టూడెంట్

**లక్నో, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

కాలేజీకి మొబైల్ ఫోన్లు తెచ్చిన విద్యార్థుల నుంచి టీచర్ వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఒక జూనియర్ ఇంటర్ విద్యార్థి దీనిపై కక్షగట్టాడు. మూడు రోజుల తర్వాత కత్తితో దాడి చేసి ఆ టీచర్‌ను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆయన మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మిహిన్‌పూర్వాలోని నవయుగ్ ఇంటర్ కాలేజీలో మొబైల్ ఫోన్లు నిషేధించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంగ్లీష్ టీచర్ రాజేంద్రప్రసాద్ క్లాస్‌లో విద్యార్థులను చెక్ చేశాడు. మొబైల్ ఫోన్లు తెచ్చిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను ఆ విద్యార్థులకు తిరిగి ఇచ్చేశాడు. కాగా, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ చర్యపై కొందరు విద్యార్థులు ఆగ్రహించారు. గురువారం ఒక స్టూడెంట్ క్లాస్‌లో ఆ టీచర్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ టీచర్‌ను తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. మరోవైపు తనను కత్తితో పొడిచిన విద్యార్థికి మరో ఇద్దరు సహకరించినట్లు ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ ఆరోపించాడు. ఆయన కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి దాడికి వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా ఇద్దరు విద్యార్థుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి

## : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.



# స్వామివారిని దర్శనానికి 24 గంటల సమయం

**తిరుమల,డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 21 కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులు దర్శించుకోవడానికి 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 61,178 మంది భక్తులు దర్శించుకోగా 22,464 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.85 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.



# జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

## నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్13(తెలంగాణ వీణ):**

దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్? ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్?స్కోర్‌ఖు లైఫ్?లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలకు తప్పనిసరి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది మంది సీటెట్ పరీక్షకు హాజరవుతుంటారు.

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం

**హైదరాబాద్,డిసెంబర్ 13(తెలంగాణ వీణ):**

తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

# హైకోర్టులో అత్యవసర పిటిషన్ వేసిన బన్ని

**హైదరాబాద్, డిసెంబర్ 13 (తెలంగాణ వీణ):**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో అల్లు అర్జున్ ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పుష్ప-2 సినిమా ప్రదర్శన సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మరణించడంపై చిక్కడపల్లి పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, శుక్రవారం అల్లు అర్జున్ అరెస్ట్ నేపథ్యంలో దీనిని అత్యవసర పిటిషన్‌గా విచారించాలని బన్ని తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టును కోరారు. ఈనెల 11వ తేదీనే పిటిషన్ వేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. క్యాష్ పిటిషన్‌ను వేసినట్లు పోలీసులకు కూడా తెలిపినట్లు చెప్పారు. అయితే, అత్యవసర పిటిషన్‌ను ఉదయం 10:30 గంటలకే మెన్షన్ చేయాలి కదా అని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను సోమవారం విచారిస్తామని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా లంచ్ మోషన్ పిటిషన్‌గా స్వీకరించాలని న్యాయవాది నిరంజన్ రెడ్డి కోరారు. సోమవారం వరకూ ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మధ్యాహ్నం కోర్టు విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది.



GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# కమిన్స్ టీమిండియాను భయపెట్టే ప్రయత్నం

నేటి నుంచి బ్రిస్బేన్‌లో భారత్-ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు జరగనుంది. ఈ మైదానం ఆస్ట్రేలియా యొక్క బలమైన కోటగా పరిగణించబడుతుంది. గతసారి ఇదే మైదానంలో భారత జట్టు విజయం సాధించింది. బ్రిస్బేన్‌లో జరగనున్న మ్యాచ్‌కు ముందు కమిన్స్ టీమిండియాను భయపెట్టే ప్రయత్నం చేశాడు. భారత్ %-% ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు ప్రారంభం కావడానికి మరికొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉంది. బ్రిస్బేన్‌లో జరగనున్న ఈ మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ టీమిండియాతో మైండ్ గేమ్‌లు ఆడడం ప్రారంభించాడు. అతను తన జట్టులో ఫాంలోలేని స్టీవ్ స్మిత్ పేరును తీసుకొని భారత జట్టును భయపెట్టడానికి ప్రయత్నించాడు. నిరంతరాయంగా ఫ్లాప్ అవుతున్న స్మిత్ గురించి, కమిన్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడని, త్వరలో భారీ ఇన్నింగ్స్ చూడవచ్చంటూ చెప్పుకొచ్చాడు. ఇంతలో స్మిత్ గురించి రహస్యం కూడా వెలుగులోకి వచ్చింది. స్టీవ్ స్మిత్ గత కొంతకాలంగా ఫామ్‌లో లేడు. పరుగుల కోసం వెతుకుతున్నాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను 3 ఇన్నింగ్స్‌లలో 6 సగటుతో 19 పరుగులు మాత్రమే చేయగలిగాడు. గత 10 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 17.91 సగటుతో 179 పరుగులు చేశాడు. అడిలైడ్ టెస్టులో, అతను 2 పరుగులు చేసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రాకు బలి అయ్యాడు. అయినప్పటికీ, నెట్ ప్రాక్టీస్ సమయంలో స్మిత్ చాలా షార్ప్‌గా కనిపిస్తున్నాడని కమిన్స్ చెప్పాడు. అతనికి చాలా సమయం ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే, చాలాసార్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రత్యర్థి జట్లపై ఇలాంటి మెంటల్ ట్రిక్స్ ప్రయోగిస్తూనే ఉంటారు. అయితే, ఇది నిజం కూడా కావచ్చు. ఎందుకంటే ఈలోగా స్మిత్ తన బ్యాటింగ్ విషయంలో దిగ్గజ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ మైఖేల్ హస్సీ నుంచి సలహా కోరినట్లు కూడా వెల్లడైంది. స్టీవ్ స్మిత్ తన ఫామ్ గురించి ఆందోళన చెందుతున్నాడు. దీనికి సంబంధించి, అతను అడిలైడ్ టెస్టుకు ముందు మైఖేల్ హస్సీని కలిశాడు. ఈ కాలంలో తక్కువ ప్రాక్టీస్ చేయాలని స్మిత్‌కు హస్సీ సూచించాడు. మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్ నెట్స్‌లో చాలా ప్రాక్టీస్ చేస్తారని హస్సీ చెప్పాడు. అయితే, వయసు పెరిగే కొద్దీ ఆటగాళ్లు తక్కువ ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. 35 ఏళ్ల స్మిత్ ప్రస్తుతం శిక్షణ కంటే మానసికంగా, శారీరకంగా తాజాగా ఉండాల్సిన అవసరం ఉందని మైఖేల్ హస్సీ అభిప్రాయపడ్డాడు. హస్సీ ప్రకారం, అతను స్మిత్‌కు అదే సలహా ఇచ్చాడు. రెండో టెస్టులో అతని సలహాను అనుసరించి, స్మిత్ కొన్ని సెషన్లను వదిలేశాడు. కానీ ప్రయోజనం కనిపించలేదు. అయితే కమిన్స్ మాటలు నిజంగా నిజమైతే మాత్రం టీమిండియాకు ఆందోళన కలిగించే విషయమే. స్మిత్ ఫామ్‌లో ఉంటే ఔట్ కాకుండా భారీ స్కోర్లు చేసే బ్యాట్స్‌మెన్ అని తెలిసిందే.



# ఆఖరి వన్డేలో వెస్టిండీస్ ఘన విజయం

## నాలుగు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం

సెయింట్ కిట్స్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి వన్డేలో వెస్టిండీస్ నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 2014 తర్వాత బంగ్లాదేశ్‌పై వన్డే సిరీస్ గెలిచిన విండీస్.. మూడో వన్డేలో రికార్డు ఛేజింగ్ చేసింది. సెయింట్స్ కిట్స్ వేదికలో ఇదే అత్యుత్తమ ఛేదన. అంతేగాక వన్డే ఫార్మాట్‌లో వెస్టిండీస్ ఇదే అత్యుత్తమ మూడో ఛేదన. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు విండీస్ వరుసగా 11 వన్డేలు ఓడిపోవడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో అయిదు వికెట్లకు 321 పరుగులు చేసింది. మహ్మదుల్లా (84 నాటౌట్‌బీ 63 బంతుల్లో, 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ (77బీ 73 బంతుల్లో, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), సౌమ్య సర్కార్ (73బీ 73 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), జేకర్ అలీ (62 నాటౌట్‌బీ 57 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలతో సత్తా చాటారు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ రెండు వికెట్లు, మోటీయ్, రూథర్‌ఫర్డ్ తలో వికెట్ తీశారు. అయితే బంగ్లాదేశ్ 9 పరుగులకే రెండు వికెట్లు కోల్పో యింది. కానీ సౌమ్య సర్కార్- మెహదీ హసన్ మూడో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. ఇక ఆఖర్లో ఆరో వికెట్‌కు మహ్మదుల్లా-జేకర్ అలీ అభేద్యంగా 150 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. అనంతరం ఛేదనకు దిగిన వెస్టిండీస్ 45.5 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అరంగేట్ర ప్లేయర్లు అమీర్ జాంగూ (104 నాటౌట్‌బీ 83 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), కీసీ కార్టీ (95బీ 88 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) విధ్వంసం సృష్టించారు. మోటీయ్ (44 నాటౌట్‌బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే వెస్టిండీస్ ఛేదన అంత సాఫీగా సాగలేదు. 31 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. కానీ కీసీ కార్టీ అద్భుత ప్రదర్శనతో ఇన్నింగ్స్ నిర్మించాడు. అతను ఔటైన అనంతరం అమీర్ బాదే బాధ్యతను అందుకుని జట్టుకు విజయాన్ని అందించాడు. బంగ్లా బౌలర్లలో రిషద్ హొస్సేన్ రెండు, తస్కిన్ అహ్మద్, నాసుమ్, హసన్ తలో వికెట్ తీశారు.





# సుందర్ గబ్బా టెస్ట్ ఆడేనా?

బ్రిస్బేన్ టెస్టు కోసం ఆస్ట్రేలియా తన ప్లేయింగ్ ఎలెవన్‌ని ఖరారు చేసింది. అయితే, టీమ్ ఇండియా ఏలాంటి ప్లేయింగ్ 11తో మైదానంలోకి రానుందో ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో ఓ ఫొటోతో ఈ అంచనాలకు తెర దింపినట్లైంది. తాజాగా బయటకు వచ్చిన ఓ ఫొటోతో ప్లేయింగ్ 11పై ఓ క్లారిటీ వచ్చేసింది. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో కారణంగా గబ్బా టెస్టు కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, భారత స్పిన్ ఆల్ రౌండర్ సుందర్ ఎలాంటి ఫొటోను ప్రపంచానికి అందించాడు? అతను తన %శ% హ్యాండిల్‌తో పాటు మరో 3 ఫొటోలను పోస్ట్ చేశాడు. అందులో 14 డిసెంబర్ 2024, బ్రిస్బేన్. సుందర్ ఈ పోస్ట్‌కి క్యాప్షన్‌ని ఒకే పదంలో రాశాడు. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో గబ్బా టెస్ట్ కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో అతనిని చేర్చడానికి సూచనగా మారింది. భారత జట్టులో అశ్విన్ స్థానంలో సుందర్‌కు అవకాశం కల్పించవచ్చు. ఇక్కడ ఆడిన చివరి టెస్టులో భారత్ విజయంలో అతని పాత్ర నిర్ణయాత్మకమైనందున భారత జట్టు మేనేజ్‌మెంట్ దీన్ని చేయాలని ఆలోచిస్తుండవచ్చు. 2 ఇన్నింగ్స్‌లలో 84 పరుగులు చేయడం ద్వారా, పంత్, గిల్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. జట్టులోని మిగతా ఆటగాళ్ల విషయానికొస్తే, గబ్బా పిచ్ స్వభావాన్ని బట్టి చూస్తే, అందులో ఎలాంటి మార్పులకు అవకాశం లేదు. అంటే, బ్యాటింగ్, ఫాస్ట్ బౌలింగ్‌లో ఏదైనా మార్పు వచ్చే అవకాశాలు తక్కువ. అడిలైడ్‌లో ఆడిన ఆటగాళ్లే అక్కడ కూడా ఆడుతున్నారు. **టీమ్ ఇండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11:** %రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా.



# బంతిని చూసి బాదడమే ఇప్పటి జనరేషన్

## టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్

ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది తమ జనరేషన్ బ్యాటర్లకు అనవసరమని, బంతిని చూసి బాదడమే తమకు తెలుసని టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. తొలి రెండు టెస్ట్‌ల్లో ఇరు జట్లు చెరో విజయం సాధించడంతో సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. దాంతో గబ్బా టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ ప్రిపరేషన్స్‌ను టీమిండియా పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. తమ ప్రిపరేషన్స్‌కు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని తాము తాజాగా ప్రారంభిస్తామని, మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతామని చెప్పాడు. 'ఒక్కసారి కూడా గెలవకపోతే బాధపడాలి. కానీ గత పర్యటనలో మేం ఇక్కడ విజయం సాధించాం. భారత గడ్డపై అదే జోరు కొనసాగించాం. ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది ఈ జనరేషన్‌కు అనవసరం. బంతిని చూసి ఆడటమే తెలుసు. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ అంతా బాగుంది. జట్టంతా కలిసి డిన్నర్ చేశాం. ఎంతో సరదాగా గడిపాం. అడిలైడ్‌లో మేం ఆశించిన ఫలితం దక్కలేదు. అయితే ఈ పరాజయంతో ఆందోళన పడటం లేదు. ఇక నుంచి మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతాం. గబ్బా టెస్ట్‌లో గెలిస్తే.. మెల్‌బోర్న్, సిడ్నీలోనూ పైచేయి సాధిస్తాం. గత సిరీస్‌లోనూ అడిలైడ్‌లో మాకు ఓ పరాజయం ఎదురైంది. కానీ ఆ తర్వాత మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్నాం.

# అంజింక్యా రహానే విధ్వంసకర బ్యాటింగ్

## తొలి సెమీఫైనల్లో ముంబై 6 వికెట్ల తేడాతో విజయం



ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై ఫైనల్ చేరింది. బరోడాతో శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో ముంబై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టీమిండియా వెటరన్ బ్యాటర్ అంజింక్యా రహానే(56 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 98) విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. శశ్వాత్ రావత్(29 బంతుల్లో 4 ఫోర్లతో 33), కృనాల్ పాండ్యా(24 బంతుల్లో 4 ఫోర్లతో 30), శివాలిక్ శర్మ(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్థీ, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, తనూష్ కోటియన్, అథర్వ అంకోలేకర్ తలో వికెట్ తీయగా.. సుయాన్ష్ షెడ్గే రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన ముంబై 17.2 ఓవర్లలో 4 వికెట్లకు 164 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ పృథ్వీ షా(8) విఫలమవ్వగా.. అజింక్యా రహానే, శ్రేయస్ అయ్యర్(30 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 46) రాణించారు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ ముంగిట అయ్యర్ ఔటవ్వగా.. అజింక్యా రహానే శతకాన్ని చేజార్చుకున్నాడు. సుర్యాన్ష్ షెడ్గే విన్నింగ్ సిక్స్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. బరోడా బౌలర్లలో హార్దిక్ పాండ్యా, అతిత్ షేత్, అభిమన్యుసింగ్ రాజ్‌పుత్, శశ్వాత్ రావత్ తలో వికెట్ తీసారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన రహానేకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ టోర్నీ రహానే అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. వరుసగా 52, 68, 22, 95, 84, 98 పరుగులు చేశాడు. ఈ టోర్నీ ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన రహానే.. 172 స్ట్రైక్‌రేట్‌తో 366 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట రహానే సూపర్ ఫామ్ కనబర్చడంతో అతన్ని కొనుగోలు చేసిన కేకేఆర్ సంతోషంలో మునిగి తేలుతోంది. రూ. 1.50 కోట్ల కనీస ధరకే రహానేను కేకేఆర్ దక్కించుకుంది. వచ్చే సీజన్‌లో అతనికే సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. రహానే బ్యాటింగ్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తూ వరుస ట్వీట్లు చేసింది. 'కొన్నిసార్లు 90 పరుగులు కూడా సెంచరీల్లాంటి అనుభూతిస్తాయి. తినడం, పడుకోవడం.. భారీ స్కోర్లు చేయడం రహానే రొటీన్'అని కొనియాడింది.

# అల్లు అర్జున్ ఇంటికి వెళ్లిన చిరంజీవి



ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 విడుదల రోజున జరిగిన ఘటనకు సంబంధించి కథానాయకుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. అరెస్ట్ అనంతరం బన్నీని పోలీసులు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తున్నారు. స్టేట్‌మెంట్ రికార్డు అనంతరం అతడిని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించనున్నట్లు తెలిసింది. వైద్య పరీక్షల అనంతరం నాంపల్లి కోర్టు ముందు హాజరుపర్చనున్నారు. ఈ మేరకు అల్లు అర్జున్‌ను రిమాండ్‌కు తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే అల్లు అర్జున్ కోసం ఇప్పటికే తన తండ్రి అల్లు అరవింద్‌తో పాటు తమ్ముడు అల్లు శిరీష్ కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయం తెలిసిన మెగాస్టార్ చిరంజీవి కూడా అల్లు అర్జున్ కోసం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు బయలుదేరగా.. చిరంజీవి వస్తే.. ట్రాఫిక్ సమస్యలతో పాటు అతడిని చూడడానికి జనాలు రానుండటంతో అతడిని పోలీస్ స్టేషన్‌కు రావొద్దని అభ్యర్థించినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే స్టేషన్‌కు రాకుండా అల్లు అర్జున్ ఇంటికి వెళ్లాడు చిరంజీవి. విశ్వంభర షూటింగ్‌లో ఉన్న చిరు ఈ విషయం తెలియగానే షూటింగ్ మధ్యలో ఆపి బన్నీ ఇంటికి వచ్చినట్లు తెలుస్తుంది. చిరంజీవితో పాటు అతడి భార్య సురేఖ కూడా రాగా.. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.

# సంక్రాంతికి మీ ఇంటికొస్తున్నాం : విక్టరీ వెంకటేశ్




క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్. తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన విశ్వక్‌సేన్ 'మెకానిక్ రాకీ'

టాలీవుడ్ ఇండస్ట్రీలో యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న కథానాయకుడు విశ్వక్‌సేన్ ఆయన సినిమా వస్తుందంటే అంచనాలు సర్వసాధారణం. అయితే రీసెంట్‌గా విశ్వక్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'మెకానిక్ రాకీ' . రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలుగా నటించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ యూత్‌ను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది ఈ చిత్రం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ లోఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బీటెక్‌ని మధ్యలోనే ఆపేసి తండ్రి రామకృష్ణ(నరేష్ వీకే) నడుపుతున్న గ్యారేజీలోనే మెకానిక్‌గా సెటిల్ అవుతాడు నగుమోము రాకేష్ అలియాస్ రాకీ(విశ్వక్‌సేన్). కార్లను బాగుచెయ్యడంతోపాటు, డ్రైవింగ్ కూడా నేర్పుతుంటాడు. ఓ రోజు రాకీ స్కూల్లో డ్రైవింగ్ నేర్చుకోవడానికి మాయ(శ్రద్ధా శ్రీనాథ్) అనే అమ్మాయి వస్తుంది. ఆ అమ్మాయికి డ్రైవింగ్ నేర్పే క్రమంలో ఇద్దరు ఫ్రెండ్స్ అవుతారు. తాను బీటెక్ మధ్యలో ఎందుకు మానేసింది%ౌ% కాలేజ్‌లో తన స్నేహితుడు చెల్లెలు ప్రియ(మీనాక్షి చౌదరి)తో తన ప్రేమకథ.. ఇవన్నీ చెప్పడం మొదలుపెడతాడు రాకీ. అసలు ప్రియకు తనెందుకు దూరమయ్యాడు? వీరిద్దరూ విడిపోవడంలో తన స్నేహితుడి పాత్ర ఏంటి? ప్రియ కోసం రాకీ చేసిన సాహసం ఏంటి? అసలు మాయ ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



# గాయపడ్డ జర్నలిస్టుకు మోహన్‌బాబు లేఖ



మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనతో ఆగ్రహించిన జర్నలిస్ట్ సంఘాలు.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనలో గాయపడిన జర్నలిస్ట్‌కు మోహన్‌బాబు ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖ విడుదల చేశారు. కుటుంబ వివాదం ఘర్షణకు దారి తీసినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఓ జర్నలిస్ట్ సోదరుడు గాయపడటం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఘటన తర్వాత అనారోగ్యం కారణంగా 48 గంటల పాటు ఆసుపత్రిలో చేరడంతో వెంటనే స్పందించలేకపోయానని వివరణ ఇచ్చారు. ఆ రోజు తన ఇంటిగేటు విగిరిపోయిందని.. దాదాపు 30 నుంచి 50 మంది వ్యక్తులు ఇంట్లోకి చొచ్చుకొచ్చినట్లు వివరించారు. ఆ సమయంలో సహనాన్ని కోల్పోయినట్లు చెప్పారు. పరిస్థితి అదుపు చేసే క్రమంలో జర్నలిస్ట్‌కు గాయమైందని.. ఇది చాలా దురదృష్టకరమన్నారు. అతడికి, ఆయన కుటుంబానికి కలిగిన బాధకు తాను తీవ్రంగా చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. గాయపడ్డ జర్నలిస్ట్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మోహన్‌బాబు కాంక్షించారు.

# దుస్తులు మార్చుకోవటానికీ టైం ఇవ్వరా..? : అల్లు అర్జున్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో చిక్కడపల్లి పోలీసులు సినీ నటుడు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారని తెలిసిందే. అయితే అరెస్ట్ చేసే సమయంలో బన్నీ నివాసం దగ్గర హైడ్రామా కొనసాగింది. పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం వ్యక్తం చేశాడు. పోలీసులు తనను తీసుకెళ్లడంలో అభ్యంతరం లేదన్న అల్లు అర్జున్ ఉన్న పళంగా తమతో రావాలంటే ఎలా..? దుస్తులు మార్చుకునేందుకు అవకాశం కూడా ఇవ్వరా..? అంటూ ప్రశ్నించాడు. దీంతో పోలీసులు అల్లు అర్జున్ బెడ్‌రూం వరకు వెళ్లి డ్రస్ మార్పించి టీ షర్ట్, షార్ట్‌లో పీఎస్‌కు తీసుకెళ్లారు.అల్లు అర్జున్‌తోపాటు తండ్రి అల్లు అరవింద్ కూడా వాహనం ఎక్కాడు. అయితే తండ్రిని వాహనం ఎక్కొద్దంటూ వారించి కిందికి దించేశాడు. ఏం జరిగినా.. మంచైనా చెడైనా అంతా నాదేనంటూ చెప్పాడు. పోలీసుల రాక నేపథ్యంలో బన్నీ సతీమణి స్నేహారెడ్డి కన్నీళ్లు పెట్టుకుంది. దీంతో ఆమెను దగ్గరకు తీసుకొని ధైర్యం చెప్పాడు అల్లు అర్జున్.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written